

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

బుధవారం 24 డిసెంబర్ 2025 పేజీలు 8




# కేసీఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కేసుల డ్రామాలు

## బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

- కేసులు, బెదిరింపులకు బీఆర్ఎస్ లొంగదు
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వమే
- కాంగ్రెస్ ప్రభుత్వానికి'420' హామీల భయం
- ఎన్నికలు పెడితేకర్రు కాల్చి వాత పెట్టేది ఖాయం
- నల్లగొండలో నూతన సర్పంచుల అభినందన సభలో పాల్గొన్న కేటీఆర్

**నల్గొండ ప్రతినిధి,మేజర్ న్యూస్ :**కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉంటే వెంటనే సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్చేశారు. మంగళవారం నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డ్ సభ్యులను అభినందన సభలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిని లక్ష్యంగా చేసుకుంటూ,ఆయన కేవలం కాలక్షేపం రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి దమ్ముంటే, వెనుక నుండి లీకులు ఇవ్వడం మానేసి,నేరుగా కెమెరా ముందుకు వచ్చి ఏ కేసు పెడుతున్నారో పెట్టుకోండని సవాల్ విసిరారు.హెూం మంత్రి ఆయనే కాబట్టి,ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని, శిఖండి రాజకీయాలు చేయడం తగదన్నారు.ప్రజా ప్రయోజనాల కంటే కేవలం కేసుల చుట్టూనే ప్రభుత్వాన్ని తిప్పుతున్నారని, కేసీఆర్ సాగునీటి ప్రాజెక్టులపై అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రజల దృష్టి మళ్లించడానికి నోటీసుల డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. ఆరు గ్యారంటీలు, రైతు బంధు వంటి హామీల అమలుపై ప్రజలు నిలదీస్తారనే భయంతోనే సీఎం ఇదంతా చేస్తున్నారన్నారు.కృష్ణా జలాలపై సీఎంకు,మంత్రుల అవగాహన లేదన్నారు.సీఎం కు నదీ జలాలపై ఎలాంటి అవగాహన లేదన్నారు. జిల్లా మంత్రులను టార్గెట్ చేస్తూ సాగునీటి శాఖా మంత్రికి నీళ్లపై కనీస అవగాహన లేదని,ఇటీవల జరిగిన ఒక మీడియా సమావేశంలో నీళ్ల గురించి అడిగిన ప్రశ్నలకు "నేను ప్రిపేర్ అయి రాలేదనీ,రేపు వచ్చి సమాధానం చెప్తాన నడాని తప్పుబట్టారు.మరో మంత్రిని ఉద్దేశించి "వాటర్ లో నీళ్లు" అని మాట్లాడే అజ్ఞాని అంటూ ఎద్దేవా చేశారు. ప్రజల కష్టాలు,సాగునీటి అవసరాలు తెలియని వారు అడ్డదారిలో అధికారంలోకి వచ్చారని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల (మిగతా వార్త 2వ పేజీలో)

# కదలలేని దివ్యాంగుల కోసం కలెక్టర్ చొరవ

## బ్యాటరీ సహాయంతో నడిచే మూడు చక్రాల సైకిల్ ఇప్పించేందుకు చర్యలు



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** దివ్యాంగుల బతుకుల్లో వెలుగులు నింపేందుకు నల్గొండ జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ముఖ్యంగా వారికోసం ఇదివరకే ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్ సొంతంగా కదలలేని దివ్యాంగుల కోసం మూడు చక్రాల సైకిల్ స్థానంలో బ్యాటరీ సహాయంతో నడిచే మూడు చక్రాల సైకిళ్లను ఇప్పించేందుకు చర్యలు తీసుకున్నారు.ఈసీఐఎల్ యాజమాన్యంతో మాట్లాడి జిల్లాలోని సుమారు 105 మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్ ను జిల్లా కలెక్టర్ ఇప్పిస్తున్నారు. (మిగతా వార్త 2వ పేజీలో)

# 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలి

## 40 ఏళ్ల ప్రజల డిమాండ్ నెరవేర్చాలి

## ఆలేరు ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన కల్వకుంట్ల కవిత



**ఆలేరు,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన కల్వకుంట్ల కవిత - 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని గట్టి డిమాండ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలిస్తూ రోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ప్రసూతి వార్డులో బొమ్మలరామారం మండలం సోలిపేట గ్రామానికి చెందిన ఉజ్వల ప్రసవించగా,శిశువును తన చేతుల్లో ఎత్తుకొని తల్లి,బిడ్డ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.అనంతరం వివిధ అనారోగ్యాలతో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి ధైర్యం చెప్పారు. (మిగతా వార్త 2వ పేజీలో)

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో పూర్తిగా విఫలం

## మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విషయాలలో పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం యాదగిరిగుట్టలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చిందని కానీఇచ్చిన హామీలను నెరవేర్చుకోలేకపోయిందని అన్నారు. తులం బంగారం, పెన్షన్లు, రైతులకు రుణమాఫీ ఇలా ప్రతి విషయంలో కాం గ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పార్టీకి భారీ ఎత్తున అభ్యర్థులు గెలిచారని అన్నారు. వచ్చే జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్లలో కూడా బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలవడం ఖాయమని అన్నారు. యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పార్టీ ఇష్టారీతిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఆలయ పవిత్రతను దెబ్బతీస్తున్నారని అన్నారు. ఫ్లెక్సీలు ఎందుకు ఏర్పాటు చేశారని తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు అడిగితే అక్రమ కేసులు బనాయిస్తున్నారని

# మంత్రి ఉత్తమ్‌కు ఎమ్మెల్యే సామెల్ వినతి



తిరుమలగిరి, మేజర్ న్యూస్: హైదరాబాద్ సెక్రటేరియట్ లో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదలశాఖ,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని నాగారం మండలం వర్ధమానుకోట గ్రామం నుండి అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామం వరకు ఉన్న బిక్కేరు వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ బ్రిడ్జి సూర్యాపేట,నల్లగొండ యాదాద్రి భువనగిరి జిల్లాల, ప్రజలు ప్రయాణించడానికి సౌకర్యంగా ఉంటుందని మంత్రి కి వివరించారు.

# కదలలేని దివ్యాంగుల కోసం కలెక్టర్ చొరవ

(మొదటిపేజీ తరువాయి)

ఈనెల 24న ఉదయం 10 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని టీటీడీసీ వద్ద ఉన్న మహిళా ప్రాంగణంలో ఈసీఐఎల్ సిఎస్ఆర్ నిధుల సహాయంతో జిల్లాలోని 105 మంది దివ్యాంగులకు బ్యాటరీ సైకిల్స్ ను ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో పాటు, ఈసీఐఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ రామస్వామి, ఈసీఐఎల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణు బాబు, ఈసీఐఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్, తదితరులు హాజరుకానున్నారు. జిల్లాలో సుమారు 55618 మంది దివ్యాంగులు ఉన్నట్లు అంచనా. వీరందరూ వివిధ వైకల్యాలతో బాధపడుతుండగా, అందులో కదలలేని వారిని గుర్తించి వారికి బ్యాటరీ సాయంతో నడిచే ట్రై సైకిల్ ఇచ్చేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపించారు. ముఖ్యంగా ప్రజావాణి కార్యక్రమంలో,అలాగే వివిధ సమయాలలో తమకు బ్యాటరీ తో నడిచే ట్రై సైకిల్ కావాలని వికలాంగులు కోరిన కోరిక మేరకు జిల్లా కలెక్టర్ ఈసీఎల్ యాజమాన్యంతో మాట్లాడి పూర్తిగా సి ఎస్ ఆర్ ఫండ్ కింద వీటిని ఏర్పాటు చేయించారు. ఒక్కొక్కటి సుమారు 70 వేల రూపాయల విలువ చేసే మొత్తం 70 లక్షల రూపాయల విలువ కలిగిన 105 బ్యాటరీ ట్రై సైకిల్స్ ను ఈసీఐఎల్ వికలాంగులకు అందించనుంది. ఈ బ్యాటరీ ఆపరేటెడ్ సైకిల్స్ వల్ల దివ్యాంగులలో ఆత్మస్థైర్యం పెరగడమే కాకుండా, వారు జీవనోపాదులను పెంపొందించుకునేందుకు మంచి అవకాశమని చెప్పవచ్చు. కిరాణా షాపు, చిన్నచిన్న షాపుల నిర్వహణ, సామాన్లను తెచ్చుకోవడం, ఒక ప్రదేశం నుండి ఇంకో ప్రదేశానికి వెళ్లడం వల్ల వారికి ఎంతో చైతన్యం వస్తుందని చెప్పవచ్చు .ఒకే చోట ఉండడం వల్ల వారి మస్తీస్కంలో ఎప్పుడు చెడు ఆలోచనలతో ఉండడానికి ఆస్కారం ఉంది. అంతేకాక ఈ బ్యాటరీ ఆపరేటెడ్ సైకిల్స్ వల్ల వారిలో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందినమే కాకుండా, ఉల్లాసంతో వారు ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. దీని ద్వారా కొంతమంది దివ్యాంగుల జీవితాలలోనైన వెలుగు నింపవచ్చు. సదరం, ఆధార్ ధ్రువపత్రాలు కలిగి ఉండి గుర్తించిన దివ్యాంగులందరూ ఈ బుధవారం నిర్వహించే శిబిరానికి హాజరు కావచ్చు. ముఖ్యంగా ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుదారులతోపాటు, ప్రభుత్వపరంగా బ్యాటరీ ఆపరేటర్ సైకిల్స్ ఇచ్చినప్పుడు పొందలేకపోయిన వారు, చదువుకునే విద్యార్థులు, నిరుద్యోగ యువతకు వీటి పంపిణీలో ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఇదే కాకుండా జిల్లాలోని పలువురు వికలాంగులకు వినికిడి యంత్రాలు, హ్యాండ్ స్టిక్స్, స్టాండ్స్ వంటి దివ్యాంగ పరికరాల ఆవశ్యకత ఎంతో ఉంది. వీటితోపాటు సీనియర్ సిటిజన్ లకు సైతం స్టిక్స్, స్టాండ్లు అవసరం ఉంది. ఏది ఏమైనప్పటికీ జిల్లాలోని కొంతమంది దివ్యాంగులకైనా బ్యాటరీ ఆపరేటెడ్ సైకిల్స్ ఇవ్వడం వల్ల వారి కాళ్ళ పై వారు బతకడమే కాకుండా, కుటుంబాలకు తోడుగా నిలబడేందుకు ఆస్కారం ఉంటుందన్నారు.

# 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు,మందులు,బెడ్లు,సిబ్బంది పరిస్థితిపై ఆసుపత్రి ఇన్‌చార్జ్ డాక్టర్ స్వప్న రాథోడ్‌ను అడిగి సమగ్ర సమాచారం తెలుసుకున్నారు.రోగులకు అందుతున్న సేవల తీరును ప్రత్యక్షంగా గమనించారు.100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలనీ అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ హైదరాబాద్,వరంగల్ వంటి ప్రధాన నగరాలకు సమదూరంలో ఉన్న ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.హైదరాబాద్%–%వరంగల్ జాతీయ రహదారిపై తరచూ జరిగే రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారు సమీపంలోని ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికే వస్తారని తెలిపారు.అలాంటి కీలక ప్రాంతంలో పూర్తి స్థాయి వైద్య సదుపాయాలు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.గత 40 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని కోరుతున్నారని గుర్తు చేశారు.పేద,మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలంటే తప్పనిసరిగా 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.భవనాలు,సిబ్బంది,వేతనాలపై ఆందోళన ఆసుపత్రి బిల్డింగ్ వ్యవస్థను పూర్తిగా పరిశీలించినట్లు పేర్కొన్న ఆమె,పాత భవనాన్ని తొలగించి నూతన భవనం నిర్మించాలని సూచించారు.ఆసుపత్రి మరమ్మత్తులపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలన్నారు.శానిటేషన్ సిబ్బంది వేతనాలు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటం బాధాకరమని,సకాలంలో



జీతాలు చెల్లించాలని కోరారు. అలాగే బెడ్ల సంఖ్యకు అనుగుణంగా వైద్య, సాంకే తిక సిబ్బందిని నియమించాలని స్ప ష్టం చేశారు. ఆసుపత్రి వరండా లో కూడా రోగుల కోసం బెడ్లు ఏర్పాటు చేసిన పరిస్థితిని గమనించిన కల్వకుంట్ల కవిత, పరిమిత వనరు లతోనూ రోగులకు సేవలందిస్తున్న వైద్యులు, సిబ్బం దిని అభినం దించారు. అయినప్పటికీఆసుపత్రి లో పూర్తి స్థాయి ఫెసిలిటీస్ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. పెద్ద వాగు బ్రిడ్జి పరిశీలన ఆసుపత్రి సందర్శన అనంతరం ఆలేరు పట్టణంలోని పెద్దవాగుపై ఉన్న పురాతన బ్రిడ్జిని పరిశీ లించారు.పెరుగుతున్న వాహన రాకపోకలను దృష్టిలో ఉంచుకొని బ్రిడ్జి విస్తరణ పనులు తక్షణమే చేప ట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన డం తదుపరి ఆలేరు పట్టణంలో నిర్వహించిన ఉరుసు ఉత్సవాల్లో కల్వకుంట్ల కవిత పాల్గొని దట్టి ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజ లతో మమేకమై పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఆలేరు ఎస్ హెచ్ ఓ యాదాద్రి, ఎస్సై వినయ్ పోలీస్ సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి ఇన్‌చార్జ్ డాక్టర్ స్వప్న రాథోడ్,డాక్టర్ రజిని,డాక్టర్ విలియన్ ,సిస్టర్స్ అనిత, సమీనా,శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీధులను పరిశీలించిన సర్పంచ్ వేమూరి



**మునగాల, మేజర్ న్యూస్:** మునగాల మండల పరిధిలోని నరసింహపురం గ్రామం లో నూతన సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గ్రామంలోని వీధులను మంగళవారం పరిశీలించిన వేమూరి సత్యనారాయణ, ఈ సందర్భంగా కాలనీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు, వార్డులోని గుంతలను కంచ చెట్లను లేకుండా చేస్తానని అన్నారు, డ్రైనేజీలను ఏర్పాటు చేస్తానని అన్నారు,ఆయన వెంట గ్రామ కార్యదర్శి పచ్చిపాల వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు

**కనగల్, మేజర్ న్యూస్:** ధర్వేశిపురం స్టేజి వద్ద గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం ఉండిని మంగళవారం ఆలయ అధికారులు లెక్కించారు. వంద రోజులకు గాను 13 లక్షల 71, వేయి173 రూపాయలుఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వివరించారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా సహాయ కమిషనర్ దేవాదాయ శాఖఆలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి, ధర్వేశిపురం గ్రామ సర్పంచ్ రాయల శేఖర్, ఆలయ ధర్మకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్టాండింగ్ కౌన్సిల్ గా బాల్యం వెంకటాచలపతి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం స్టాండింగ్ కౌన్సిల్ గా చౌటుప్పల్ కు చెందిన బాల్యం వెంకటాచలపతి ని మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లాకు కేంద్ర ప్రభుత్వం నియమించారు.యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించి అన్ని శాఖలకు వారు కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా మూడు సంవత్సరాలు కొనసాగుతారని సర్కులర్ ద్వారా నియమించడం జరి గింది. ప్రస్తుతం వీరు చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

**కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్ :**



కొండమల్లేపల్లి మండల కేంద్ర మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటును మాకువేసీ అత్యధిక మెజార్టీతో గెలిపించిన కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేసినట్లు కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ నూతనంగా సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన పసునూరి యుగేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన కొడిదాల పద్మ వెంకటయ్య లు ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. గ్రామపంచాయతీ అభివృద్ధి చేయుటకు కట్టుబడి ఉన్నామని ప్రజలు మాపై నమ్మకం పెట్టుకొని మమ్ములను గెలిపించడంతోపాటు మా వార్డు మెంబర్లను సైతం గెలిపించినందుకు మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామపంచాయతీ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని పట్టణ ప్రజలకు తెలియజేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉప సర్పంచ్ కొడిదాల పద్మవెంకటయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్, ఉప సర్పంచ్ ఎన్నిక, వార్డు మెంబర్ల గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు, నాయకులకు, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్కి, కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి కి, మార్కెట్ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డికి, ఇతర నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు, పట్టణ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.

## కేసీఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కేసుల డ్రామాలు

(మొదటిపేజీ తరువాయి)

పథకం లాంటి కీలక ప్రాజెక్టులను ప్రభుత్వం అశ్రద్ధ చేస్తోందని ఆరోపించారు.గత ప్రభుత్వం 90 శాతం పనులు పూర్తి చేస్తే,మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయలేక ఈ రెండేళ్లుగా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. డీపీఆర్ పంపడంలో విఫలమవడమే కాకుండా, ప్రాజెక్టుల పరిధిని కుదిస్తూ తెలంగాణ ప్రయోజనాలకు గండికొడుతున్నారని విమర్శించారు. నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల రైతాంగానికి కృష్ణా జలాల్లో న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని ఆయన అన్నారు.సాగునీటి అంశంపై కేసీఆర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వం తడబడుతోందని, ప్రజల దృష్టిని మళ్లించడానికి బెదిరింపులకు దిగుతోందని ఆరోపించారు. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ భయపడదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వంపై పోరా టం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.దమ్ముంటే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వ వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికే కేసీఆర్ పై నిరాధారమైన కేసుల లీకులు ఇస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన '420' హామీలను అమలు చేయలేక ప్రజలు తిరగబడాలన్నారు.ఈ సభలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి,ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్,భూపాల్ రెడ్డి,రవీంద్ర కుమార్ నాయక్,చిరుమర్తి లింగయ్య,కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,లింగయ్య యాదవ్,మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్,చెరుకు సుధాకర్,ఒంటెద్దు నరసింహ రెడ్డి, చండూరు మాజీ జడ్పిటిసి కర్ణాటి వెంకటేశంలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో పూర్తిగా విఫలం

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. పోలీసులు అన్ని పార్టీలకు సమన్యాయంగా వ్యవహరించాలని అన్నారు. త్వరలో తమ పార్టీ ప్రభుత్వంలోకి రావడం ఖాయం అని అప్పుడు తమను ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టేది లేదని అన్నారు. ప్రాజెక్టుల విషయం లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ప్రాణాలు పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రాదని ఇప్పటికే ప్రజల్లో ఆ పార్టీ ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చుకోవాలని లేకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో హిస్టారీతిన వ్యవహరిస్తున్నారని అభివృద్ధికుంటపడిందని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని అన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా కెసిఆర్ రాష్ట్రంలో అనేక ప్రాజెక్టు నిర్మాణం చేశారని యాదగిరిగుట్టను సెక్రటేరియట్ను, అంబేద్కర్ విగ్రహాన్ని ఇలా అనేక పెద్దపెద్ద ప్రాజెక్టులను ఏర్పాటు చేశారని అన్నారు. ప్రజలలో కెసిఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన ముద్రను చేరిపివేయడం ఎవరికి సాధ్యం కాదని అన్నారు. ముందుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్ ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కక్ర వెంకటయ్య, పాపట్ల నరహరి, ముకేర్ల సతీష్ యాదవ్, ఆకుల శ్రీనివాస్ యాదవ్, మిట్ట వెంకటయ్య తదితర బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు.

# బాల్య వివాహాలపై ప్రత్యేక సదస్సు



**రామన్నపేట, మేజర్ న్యూస్:** రామన్నపేట సీనియర్ సివిల్ కోర్టు అవరణంలో బాల్య వివాహాలపై ప్రత్యేకసదస్సు నిర్వహించారు. రామన్నపేట సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి డి.సత్తయ్య, జిల్లా న్యాయ సహాయ న్యాయవాది ఎస్. సాయి శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సదస్సు నందు వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలతో, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్వర్యం లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంకా కూడా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు జరిగిన సర్వే లో తేలినట్లు, ఇలా బాల్య వివాహాలు జరగకుండా ఉండాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన "బాల్ వివాహ్ ముక్తి భారత్ "అనే కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక, సామాజిక పరిస్థితుల ద్ృష్ట్యా ఎక్కువ మొత్తం లో వివాహాలు జరుగుతున్నట్లు, ఇలా బాల్య వివాహాలు జరగడం వల్ల చిన్న వయస్సు వారికి వచ్చే అనారోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు ఎన్నో ఎదుర్కోవాల్సి ఉంటదని, బాల్య వివాహాలు చేసిన వారికి, చేసుకున్న వారికి, సహకరించిన వారికి ఎలాంటి శిక్షలు పడుతాయో తెలిపారు. వాటిని ఆరికట్టడం కోసమే ఈ ప్రత్యేకమైన కార్య క్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ సదస్సు లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమకుతాము ప్రతిజ్ఞ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతిజ్ఞ అనంతరం ప్రతి ఒక్కరూ పోస్టర్ నందు ఫొటో గ్యాలరీ లో ఫొటో దిగి, సిగ్నేచర్ కాంపెయిన్ లో పోస్ట్ పై సంతకాలు సేకరణ చేయించారు. ఈ సదస్సు హాజరైన ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో నా కుటుంబంలో, చుట్టూ పరిసర ప్రాంతాలు లేదా సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా చూసుకుంటానని, బాల్య వివాహం ప్రయత్నం జరిగితే పంచాయితీ లేదా ప్రభుత్వం అధికారులకి సమాచారం నివేదిస్తామని, బాల్య వివాహ రహిత భారత్ స ృష్టికి నేను మద్దతు ఇస్తానని ప్రతిజ్ఞ చేశారు. బాల్య వివాహాలు ఆరికట్టడం లో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఏ మస్జిద్, సీనియర్ న్యాయవాదులు, సర్వీసెస్ టీమ్ సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా సమన్వయకర్త దశరథ, సభ్యులు, అంగన్ వాడి కేంద్రాల సూపర్వైజర్, టీచర్లు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కోర్టుకు హాజరైన ప్రజలు, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కోక సబిత, కానుగాంటి శ్రీశైలం, పాల్గొన్నారు.

## బండి పృథ్వి రాణి శ్రీనివాస్‌కు సన్మానం



**ఆలేరు, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవార.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సాయిగూడెం వార్డ్ మెంబర్‌గా పోటీ చేసి విజయం సాధించిన బండి పృథ్వి రాణి శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల సెంటర్ చైర్మన్ ఉదరి రాములు,మొగుళ్ల దేశాయిరెడ్డి,మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు కొండ చంద్రారెడ్డి,ముద్దేపాక లక్ష్మయ్య,పుట్ట పవన్,గోపు మహేందర్ రెడ్డి,ముద్దేపాక నరసయ్య,అంజద్,గంగాధరి సత్తయ్య,సంఘీ స్వామి,కళ్లెం రవి,ఆలేటి నరసయ్య,గంగాధరి రాజు,బొప్పాపురం వెంకటేష్,బొడ్డు మహేందర్,ముద్దేపాక రత్నాకర్,మక్బుల్,గోవిందు బిక్షపతి, బోగారం మురళి, ముద్దేపాక రాణి, ముద్దె పాక రమ్యతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి గ్రామానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెస్తా

**మాశ్వాస ఉన్నంతవరకు గ్రామానికి సేవ చేస్తాం**

**వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి**

**సర్పంచ్, ఉప సర్పంచ్ పదవి ప్రమాణ స్వీకారంలో హామీల వర్షం**

**గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపిన వెదిరే బ్రదర్స్**



**మునుగోడు,మేజర్ న్యూస్:**మునుగోడు మండలం కొంపల్లి గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొస్తానని వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి తెలిపారు.సోమవారం కొంపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యుల పదవిప్రమాణ స్వీకారం మహోత్సవంలోపాల్గొని నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. పదవి ప్రమాణ స్వీకారం మహోత్సవం సందరరేగా గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాభివ ృద్ధి లక్ష్యంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో వెదిరే ప్యానెల్ కు పట్టం కట్టిన గ్రామ ప్రజలకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.అనంతరం గ్రామానికి పలు కీలక అభివ ృద్ధి పనులకు సంబంధించి హామీలను ప్రకటించారు.గ్రామంలోని చెరువును ఫీడర్ చానెల్ ద్వారా నింపేందుకు రూ.1.5 కోట్ల నిధులతో రాష్ట్ర మంత్రులు ,ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లతో మాట్లాడి చెరువును నింపుతామని తెలిపారు. దీని ద్వారా సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పా రు. అలాగే నిరుద్యోగ యువత భవిష్యత్తును ద ృష్టిలో పెట్టుకొని గ్రామంలో ఇప్పటికే రూ.20 లక్షల నిధులతో ఆధునిక గ్రంథాలయం నిర్మిస్తున్నావ ని ప్రకటించారు.ఆధ్యాత్మిక పరిరక్షణలో భాగంగా గ్రామంలో ఉన్న శివాలయాన్ని నూతన పునర్నిర్మాణం చేసి భక్తులకు మరింత సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.ఇంకా చాలా అభివ ృద్ధి పనులకు సంబంధించి ఫౌండేషన్ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు చేస్తాను హామీ ఇచ్చారు.గ్రామస్తుల సహకారంతో కొంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన స్పష్టం చేశారు.ఈ సందరరేగా బ్రాహ్మణ వెల్లంల బిడ్డను సర్పంచ్‌గా చేయడంపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రశంసలు కురిపించడంపై హర్షం వ్యక్తం చేశారు.మీరు ఇచ్చిన తీర్పుతో వెదిరే ప్యానెల్ లో గెలిచిన సర్పంచ్ జీడీమడ్ల నిర్మల దశరథ, తన సోదరుడు వెదిరే విజేందర్ రెడ్డి లు నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటారని ఏమి కావాలో వాళ్ళ ద ృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు.వార్డులలో నెలకొన్న సమస్యలను వెంటనే సంబంధిత సభ్యులకు తెలియజేయాలని సూచించారు.ప్రమాణ స్వీకార మహోత్సవంలో హామీల వర్షం కురిపించిన మేఘన్న మాటలకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, అభివ ృద్ధి ప్రయాణంలో సంపూర? సహకారం అందిస్తామని తెలిపారు.కొంపల్లి గ్రామ ప్రజలు ఆశీర్వదించి వెదిరే ప్యానెల్ ను గెలిపించదంతో ఆనందం వ్యక్తం చేస్తూ కొంపల్లి గ్రామ అభివ ృద్ధికి నేను సిద్ధం మీరు సిద్ధమా అని ఒకే ఒక్క పిలుపుతో గ్రామ యువకులు స్వయంగా నాకు ఇంటరాక్ట్ అయ్యారని తెలిపారు.దాంతో నాలో ఇంకా ప్రోత్సహం పెరిగిందన్నారు.గ్రామ అభివ ృద్ధిలో వెదిరే ప్యానెల్ లో గెలిచిన ఏ ఒక్కరు కూడా చిన్న పోరపాటు చేయరాదని హెచ్చరించారు.ఎక్కడ ఏ చిన్న తప్పు చేసిన వాళ్ళని సహించననీ తేల్చిచెప్పారు.

## తైక్వాండోలో ప్రతిభ చాటిన సన్ షైన్ విద్యార్థి



**చండూర్, మేజర్ న్యూస్ః** తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ టెస్ట్ నేషనల్ సెమినార్ లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సెమినార్ బెస్ట్ పార్టిసిపెంట్ అవార్డు పొందిన వెంకట సాయిని సన్ షైన్ పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న అభినందిస్తూ మెమొంటోని బహుకరించడం జరిగింది. ఈ సందరరేగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ ఇండియన్ ఒలంపిక్ టైక్వాండో కమిటీ అడ్వైజర్ అయిన లి యాంగ్ యుంగ్ సమక్షంలో ప్రతిభ కనబరచడం గొప్ప విషయమని టైక్వాండో ద్వారా దేహదారుడ్యం మరియు మానసిక సంసిద్ధతను పెంపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, రవికాంత్, వినయ్, లతీఫ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీనివాసునికి 108 కలశాల అభిషేకం



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః** పట్టణంలోని శ్రీ వేంక టేశ్వర స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర ంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి గోవిందమాల మండల దీక్షను స్వీకరించిన గోవింద స్వాముల ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అష్టో త్తర శతకలశాభిషేకం ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపా లచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఆవు పాలు పెరుగు తేనె నెయ్యి పండ్ల రసాలు సుగందా ద్రవ్యాలతో శ్రీనివాసుడికి అభిషేకం నిర్వహించగా భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయం మారుమోగింది స్వామి వారికి పట్టు వస్త్రాలను అలంకరించి అష్టోత్తర శతనామాలతో అర్చనలు నిర్వహించగా మంగళ హారతులు మంగళ వాయి ద్యాల నడుమ స్వామి వారిని ఆరాధించారు గోవింద మాల భక్త బ ృందం గుండా శ్రీనివాస్ దంతాల నాగరాజు బూర నాగరాజు, ఫణికు మార్, దం తాల శేఖర్, పర్వతం వెంకటాచారి, లకపాక సైదులు కళ్యాణ్, మల్లేష్ బాలయ్య ముప్పారపు నాగేశ్వరరావు భక్తులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీల విషయంపై ఈవో కు వినతిపత్రం

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః**



మంగళవారం రోజు బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యం లో కొండపైన ఈఓ కి ఫ్లెక్సీ ల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందరరేగా పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ కొండ కింద సింహ ద్వారం వద్ద గతంలో ఎలాంటి రాజకీయ పార్టీల ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయవద్దు అని ఈఓ అన్ని పార్టీల అధ్యక్షులకు నోటీస్ ఇవ్వడం జరిగింది. కానీ అది అమలు కావడం లేదు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రులు వస్తున్నారు అని భారీ ఎత్తున గోపురానికి అడ్డంగా ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసి భక్తుల మనోభావాలను కించ పరిచే విధంగా ప్రవర్తున్నారు. మరి ఈఓ కంటికి కనిపించడం లేదా లేక చూసి చూడనట్టు ఉంటున్నారా..? కాంగ్రెస్ పార్టీ నాయకులు నీతులు చెప్పడం కాదు పాటించాలి ఫ్లెక్సీ లు పెట్టడానికి వేరే స్థలం దొరక లేదా ఇలాంటి సిగ్గు మాలిన పని చేసి సమర్థించుకోవడానికి కొంచెం అయినా ఉండాలి. గతం లో కూడా ఇలానే ఫ్లెక్సీ లు ఏర్పాటు చేశారు. యాదగిరిగుట్ట దేవస్థానం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కాదు ఇష్టం వచ్చినట్టు చేస్తా అంటే ఊరుకునే ప్రసక్తే లేదు అని హెచ్చరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మండల మాజీ అధ్యక్షులు సత్యం, జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్ర మౌళి , పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజు నరేష్, కార్యదర్శులు, ఆలేటి కర?, సురేష్, సత్యనారాయణ, సీనియర్ నాయకులు లెంకల పల్లి శ్రీను, రాజీ రెడ్డి,అజయ్, వంశీ, ప్రవీణ్, సాయి, నవీన్, నిఖిల్, మల్లేష్,శ్యామ్ , ప్రవీణ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు



**చిలుకూరు, ,మేజర్ న్యూస్ః** చిలుకూరు మండల కేంద్రం లోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగల ఆధ్వర్యంలో జరిగాయి.ఎంఎస్పీ జాతీయ నాయకులు వంగూరి ఆనంద్ రావ్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై దీక్షలు ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూకోదాడ పట్టణం గాంధీనగర్ నివాసి మాదిగ బిడ్డ కర్ల రాజేష్ మ ృతికి ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసి అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు, హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందక ృష? మాదిగ చేస్తున్న పోరాట ఫలితంగా రాజేష్ మృతికి కారుకులైన కోదాడ రూరల్ సీఐను సస్పెండ్ చేసినప్పటికీ ఈ మ ృతికి పూర్తి కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా సూర్యాపేట ఎస్పీ ఆఫీసుకు అటాచ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ స్థానిక కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి చిలుకూరు ఎస్సై రెడ్డి కావడం వలనఅతన్ని కాపాడుకుంటున్నారని సమాజం భావిస్తుందన్నారు. అదేవిధంగా ఈ యొక్క సమస్యపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్పందించాలని తెలియజేశారుదీక్షల్లో ఎమ్మార్పియస్, ఎంఎస్పీ, ఎం ఎస్ ఎఫ్ నాయకులు ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధికారప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, ఎంఎస్పీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, హుజూర్ నగర్ నియోజకవర్గం ఇంచార్జీ బచ్చలకూరి ప్రసాద్ మాదిగ, సిద్దెల శ్రీను మాదిగ, మెరిగ రామారావు మాదిగ, కందుకూరు క ృష? మూర్తి మాదిగ తదితరులు దీక్షల్లో కూర్చున్నారు.

## చనిపోయిన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**కోదాడ, మేజర్ న్యూస్ః** సూర్యాపేట జిల్లాలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కోదాడ మండలం గుడిబండ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ శీలం కమలాకర్ కుటుంబానికి మానవత్వ ద ృక్పథం తో గుడి బండ గ్రామంలోనీ పోలీసు శాఖ లో వివిధ హెూదాల లో పనిచేస్తున్న అధి కారు లు 65,000 రూపాయల నగదును మంగళవారం కమలాకర్ కుటుంబ సభ్యులకు అందజేశారు., ఈ సందఠరే గా గ్రామానికి చెందిన విశ్రాంత ఎస్సై పులి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామములోనీ పోలీసుడిపార్ట్మెంట్ లో పనిచే స్తున్న వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి ఆపద, అవసరం ఉన్న ఎల్లావెళ్ళా గ్రామ పోలీసు అధికారులు అందరూ కలిసి కట్టుగా ఉండి అండగా ఉంటామని తెలిపారు.కమలాకర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిడిపార్ట్మెంట్ పరం గా రావలసిన బెనిఫిట్స్ ను త్వరగా వచ్చేటట్లు జిల్లా ఎస్పీని కలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మొట్ట మొదటి విశ్రాంత యస్ఐ పులి వెంకటేశ్వర్లు , కానిస్టేబుల్స్ ప్రసన్నకుమారి, మదర్ సాబ్,కాలేతిర్పి తిరుపయ్య, ఊదర వెంకటరత్నం లు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** గొర్ల ,మేకల కాపర్లు నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు .మంగళవారం తుర్కపల్లి మండలం మల్కాపురం, కొండాపురం, దత్తాయపల్లి గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ మూడు గ్రామాల్లో 3075 గొర్రెలకు మేకలకు మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం కోరారు .ఈ మందుల ద్వారా గొర్రెలలో మేకలలో అంతపరమైన జీవులు నశించి, ఆరోగ్యపరంగా మారి పునరుత్పత్తి సామర్థ్యం, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సొన్నాయిల రఘు ,శివరాత్రి లావణ్య జహంగీర్, కరుణాకర్ ,పాల సంఘం చైర్మన్ ఆకుల బాలయ్య, డాక్టర్ రామారావు, పశు వైద్య సిబ్బంది శేఖర్, రాఘవేందర్, శంషాద్దీన్, హర్ష, మహేష్, ప్రవీణ్ పాల్గొన్నారు

## ఇందిరమ్మ కాలనీ ని సందర్శించిన సర్పంచ్ చల్ల గురవయ్య



**మునగాల, మేజర్ న్యూస్:** నూతన సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గ్రామంలోని ఇందిరమ్మ కాలనీని మంగళవారం పరిశీలించారు, ఈ సందర్భంగా కాలనీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు, వార్డులోని గుంతలను కంచ చెట్లను లేకుండా చేస్తానని అన్నారు, ఆయన వెంట ఉప సర్పంచ్ వేనేపల్లి శైలజ రమేష్ బాబు, గ్రామ కార్యదర్శి శ్వేత, వార్డు నెంబర్లు వట్టె లింగరాజు, నాయకులు ఎస్.కె రంజాన్, గోలి గౌరీ శంకర్, రెడ్డిపల్లి ముత్తయ్య, ప్రసాదు, సైదులు పవన్పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సాగర్ విద్యుత్ శాఖ ఏ.ఈ గా మాధవ చారి బాధ్యతలు



**నాగార్జున సాగర్ ,మేజర్ న్యూస్ః** నాగార్జునసాగర్ విద్యుత్ శాఖ ఏఈగా ఎం. మాధవ చారి బాధ్యత లు స్వీకరించారు. ఈ యన గతం లో మిర్యాలగూడ ఎం.ఆర్.టి విభా గంలో సబ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ ఏ.ఈ గా పదోన్నతి పై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసు _న్న ఏ.ఈ బదిలీపై వెళ్లారు.ఈ సందఠరేగా ఏఈ మాధవ చారి మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తానని ఈ సందఠరేగా తెలిపారు. వీరి వెంట విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ..

**నూతనకల్..మేజర్ న్యూస్ః**



మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో మంగళవారం జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ అంజపల్లి నరసమ్మ లక్ష్మయ్య ప్రారంభించారు.ఈ సందఠరేగా మండల పశు వైద్యాధికారి రవికుమార్ మాట్లాడుతూ 3500 జీవాలకు నట్టల మందులు తాగించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సామ సురేందర్ రెడ్డి,వార్డు సభ్యులు,పశు వైద్య సిబ్బంది విజయ కుమారి,సాయి గోపాల్ రెడ్డి,గోపాలమిత్రలు లింగ్యా నాయక్,సైదులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు కరుణామయుడు




మఠ్రిగూడ, మేజర్ న్యూస్: ప్రభువైన ఏసుక్రీస్తు కరుణామయుడని తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఆయన రాజుపేటతండా గ్రామపంచాయతీ పరిధిలో చర్చ్ వద్ద క్రిస్మస్ ప్రేమ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాస్టర్లు నిర్వహించిన ప్రార్థనలో పాల్గొని ప్రతి ఒక్కరూ శాంతియుతంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మఠ్రిగూడ సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ , చర్చ్ కమిటీ పాస్టర్లు గ్యార ప్రకాష్ ,ఈద అబ్రహం, తదితర పాల్గొన్నారు.

## ప్రజలసమస్యలు,గ్రామఅభివృద్దే ధ్యేయం

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**



ప్రజలు తమపై పెట్టుకున్న విశ్వాసాన్ని వమ్ముచేయకుండా ప్రజల సమస్యల పరిష్కారం గ్రామ అభివ ృద్దే ధ్యేయంగా పనిచేస్తామని నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన పలువురు గ్రామపంచాయతీ సర్పంచులు తెలిపారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని వేములపల్లి మాడ్గులపల్లి మండలాలలోని తోపు చర్ల, సీత్యాతండ, ఇస్క బావిగూడెం, కన్నెకల్, వేములపల్లి, మొల్కపట్నం గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు పదవి ప్రమాణ స్వీకారం. ఈ సందఠరేగా నూతన సర్పంచులకు బంధుమిత్రులు అభిమానులు పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం పలు గ్రామాలలో అభిమాను లతో కలిసి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఊరేగింపు నిర్వహించారు.

## రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



**రాజపేట, మేజర్ న్యూస్:** :మండలంలోని బొందుగుల ఉప సర్పంచి ఎన్నిక పూర్తి నిబంధనల ప్రకారమే కొనసాగిందని అందులో ఎటువంటి అపోహలు లేవని,గ్రామ సర్పంచి పయ్యావుల ఎల్లయ్య గ్రామ పెద్దలు అన్నారు. మంగళవారం బొందుగుల గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ సందఠరేగా సర్పంచ్ ఎల్లయ్య మాట్లాడుతూ.. ఈనెల 11న జరిగిన ఉప సర్పంచ్ ఎన్నిక కార్యక్రమం ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారమే జరిగిందాన్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక నియమావళి ప్రకారం జరగలేదని, ఆర్వోను తప్పుపడుతూ నిరాధార ఆరోపణలు చేయడం సబబు కాదని ఉప సర్పంచ్ ఎన్నిక సమయంలో వార్డు సభ్యుడు అబీద్ ను ఉప సర్పంచ్ గా ఎన్నుకున్న వార్డు సభ్యులే మరుసటి రోజే మాట మార్చడం సబబు కదా అన్నారు. కొందరు రాజకీయ స్వార్ధ ప్రయోజనం కోసం వార్డు సభ్యులను తప్పుదోవ పట్టిస్తూ లేనిపోని గందరగోళం స ృష్టిస్తున్నారని, ఎన్నికల వరకే పార్టీలు ఉండాలని, ఎన్నికల తర్వాత పార్టీల తో సంబంధం లేదని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేసే విధంగా అందరూ కలసికట్టుగా రావాలనికోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆబిద్,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోపగని యాదగిరి గౌడ్, సిద్ధులు,కొమురయ్య, అజయ్,కొండూరి స్వామి,శీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు ప్రజలకు సేవకులుగా ఉండాలి

చిట్యాల, మేజర్ న్యూస్ః ప్రజా ప్రతినిదులు ప్రజలకు సేవకులుగా ఉండాలి కానీ,పేరు కోసం పాకులాడకూడదని సిపిఎం సీనియర్ నాయకులు,వెలిమినేడు గ్రామ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి అన్నారు.చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో మంగళవారం నాడు జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా మేజర్ గ్రామ పంచాయతీ వెలిమినేడు గ్రామ సర్పంచ్ గా గెలిపించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.తన గెలుపుతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సిపిఎం వార్డు మెంబర్ లను గెలిపించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ముందుగా సిపిఎం, రైతు, ఐద్వా సంఘాల నాయకులు, సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి ని, వివిధ గ్రామాల లో సిపిఎం బలపర్చగా గెలుపొందిన వార్డు మెంబర్ లను పార్టీ జిల్లా కమిటీ , మండల కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి, సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,మల్లం మహేష్, జిట్ట సరోజ, మండల నాయకులు అరూరి శ్రీను, సీనియర్ నాయకులు పామనుగుళ్ళ అచ్చాలు, శీలా రాజయ్య, ఐతరాజు నర్సిం హా, బొబ్బిలి సుధాకర్



రెడ్డి,నెలికంటి నర్సింహా,జిట్ట స్వామి, పంది నరేష్, కల్లూరి కుమార స్వామి, కందగట్ల గణేష్, దేశబొయిన సరస్వతి, నాతి వెంకట్రామయ్య,లడే శ్రీను,అనిత,పామనుగుళ్ళ ధశరథ,గోపగోని వెంకన్న, కోనేటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ వ్యవసాయ విద్య అందుబాటులో ఉండాలి



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్ః** సమాజంలో అట్టడుగున ఉన్న వర్గాలకు వ్యవసాయ విద్య అందుబాటులోకి తేవాలనే ఏకైక లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు ప్రభుత్వ పాఠశాలలో కనీసం నాలుగు సంవత్సరాలు చదివిన వ్యవసాయ కూలీల పిల్లలకు వ్యవసాయ డిగ్రీ కోర్సుల్లో పదిహేను శాతం సీట్లు కేటాయింపు చేయడం జరిగిందని ఉపకులాపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు మంగళవారం వ్యవసాయ కళాశాల సందర్శించి ఆయన విలేకరులతో మాట్లాడారు అందరికీ వ్యవసాయ విద్యను అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇక్కడ వ్యవసాయ కళాశాల ఏర్పాటుతో పాటు కళాశాలకు కలిగిన సౌకర్యాలు స్థల సేకరణ బడ్జెట్ వేగవంతంగా స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరు చేయడం జరిగిందన్నారు సుమారు రసా కళాశాల నిర్మాణం చేపట్టాలంటే 120 కోట్లు ఖర్చు అవుతుందని అందుగ్గాలు మూడు దెబ్బల వారిగా బడ్జెట్ రిలీజ్ చేయడం జరుగుతుందన్నారు దూర ప్రాంతాలకు వెళ్లి విద్యనభ్యసించకుండా మన ప్రాంతంలోనే విద్యుత్ అభ్యసించే విధంగా సకల వసూల్ తో కళాశాల నిర్మాణం చేసుకోవడం జరుగుతుందన్నారు ఈ సంవత్సరమే ఇక్కడ విద్యా ప్రారంభమయ్యే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వారికి పూర్తిస్థాయిలో అన్ని విషయాలు అర్థమయ్యే విధంగా ఉంటుందన్నారు ఈ ప్రాంత విద్యార్థులు వ్యవసాయ కళాశాలలో సద్విని చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ కిరణ్ రెడ్డిగోపాలకృష్ణమూర్తి మధుసూదన్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు ప్రియదర్శిని కళాశాల చైర్మన్ పస్య శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పుస్తకాలే ప్రపంచాన్ని మారుస్తాయి



**మునుగోడు,మేజర్ న్యూస్:** పుస్తకాలే ప్రపంచాన్ని మారుస్తాయనీ గ్రంథాలయ ఉద్యమ కమిటీ కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో మునుగోడు కాంప్లెక్స్ సమావేశానికి హాజరై విద్యార్థుల్లో విస్తృత పఠన అలవాటుతో అభ్యసన స్థాయిని పెంచాలని ఉపాధ్యాయులను ఉద్దేశించి వారితో మాట్లాడి పలు సూచించారు.నేటి సమాజంలో పుస్తక పఠనం తగ్గిపోతుందని, దానికి మీడియా ప్రభావం ఎక్కువగా ఉందని, ఆ అలవాటు నుండి విద్యార్థులను దూరం చేయాలంటే పుస్తకాలతో స్నేహం చేయించాలని, అందుకు పాఠశాలల్లో ఉన్న గ్రంథాలయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించాలని కోరారు.భాషఉపాధ్యాయులుగా విద్యార్థులకు చిన్నచిన్న కథలు, కవితలు పఠనం చేయించాలని మరో గ్రంథాలయ ఉద్యమ కమిటీ కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక డా. తోట నరసింహాచారి, మట్టిమనిషి వీనెపల్లి పాండురంగారావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ప్రసాద్,రిసోర్స్ పర్సన్స్ దేవరశెట్టి వెంకటేశ్వర్లు, చంద్రం, ఉపాధ్యా యులు పెరుమాళ్ళ ఆనంద్, వెంకట్ రావు, శీనయ్య, లతీఫ్ , ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి



**చిట్యాల,మేజర్ న్యూస్ః** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను యథాతథం గా కొనసాగించి కూలీలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో మోడీ సర్కారు కొత్తగా తీసుక వచ్చిన వి.బి.జీ..రాం.జీ..బిల్లును వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు.బిల్లు ప్రతులను జాతీయ రహదారి పై దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా యుపిఎ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టం తీసుకు వస్తే, బిజెపి ప్రభుత్వం పేద కూలీల పొట్ట గొట్టే పని చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్త బిల్లును అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పామనుగుళ్ళ అచ్చాలు, శీలా రాజయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, జిట్ట సరోజ, మండల నాయకులు అరూరి శ్రీను, ఐతరాజు నర్సింహా, కల్లూరి కుమార స్వామి, కందగట్ల గణేష్, నెలికంటి నర్సింహా,బొబ్బిలి సుధాకర్ రెడ్డి, పంది నరేష్,గోపగోని వెంకన్న,లడే శ్రీను,దేశబోయిన సరస్వతి,అనిత కోనేటి రాములు పాల్గొన్నారు.

## గాంధీ పేరు తొలగించడం దేశ చరిత్రను అవమానించడమే



హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం పేరులోని జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం దేశ చరిత్రను అవమానించడమేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్,సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడానికి ఖండిస్తూ నిరసన వ్యక్తం చేసి గాంధీ పార్క్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య విధానాలపై దాడి చేయడం పరిపాటిగా మారిందన్నారు. గ్రామీణ పేదల హక్కులకి విఘాతం కలిగించేలా ఉపాధి హామీ పథకం మార్పులు చేయడం తగదన్నారు. దేశ ప్రజల పక్షాన పోరాడిన మహాత్ముడి పేరు తొలగించడం రాజకీయ కక్షతో తీసుకున్న నిర్ణయం తప్ప దానివల్ల ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకంలో తీసుకువచ్చిన మార్పులను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేకపోతే ప్రజా ఉద్యమాలతో తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు.పేర్లు మార్పు చేసినంత మాత్రాన చరిత్రను సత్యాన్ని ప్రజల నుండి వేరు చేయలేరన్నారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు దేవరం మల్లేశ్వరి,దొంత గాని సత్యనారాయణ,జడ శ్రీనివాస్, మామిడి వెంకయ్య, సోమ గాని కృష్ణ, కందుల వెంకటేశ్వర్లు, కొప్పోజు సూర్యనారాయణ, గుండా రమేష్,యల్లావుల ఉమా, సుందరి పద్మ,పొనుగుపాటి వాసుదేవరావు, శ్యామ్ సన్,బత్తిని మల్లయ్య పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**కనగల్, మేజర్ న్యూస్ః** గ్రామాల అభివృద్ధిని చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన సర్పంచులు గ్రామాలను అభివృద్ధి వైపు నడిపించాలన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ వాటిని తీర్చాలన్నారు. మండల కేంద్రంలోని భవిత సెంటర్ ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్ జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భవిత సెంటర్లో ఉన్న విద్యార్థులచే ముఖాముఖి మాట్లాడారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమారూ , ఎంపీడీవో వేద రక్షిత,డిఈఓ బిక్షపతి, తాసిల్దార్ పద్మ,ఐఈ ఆర్ పి సుజాత, సర్పంచ్ నర్సింగు మురళీధర్ గౌడ్, పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులు పంపిణీ



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః** మండలంలోని పెంచికల్ దిన్నె గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మేకలకు,గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నర్సింగు చిన్నసోములు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో 1109 గొర్రెలు, 194 మేకలకు నట్టలనివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిన్న సోములు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని గొర్రెల, మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ జె. నరేష్,లచ్చయ్య లింగయ్య, జి.నాగరాజు,నాగరాజు, ఎం.నరేష్సిబ్బంది హుస్సేన్,దుర్గ భవాని,స్వప్న, వంశీ కృష్ణ,విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ మెట్రిక్ ఉపకార వేతనాలను పంపిణీ పై వచ్చిన దరఖాస్తులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**కనగల్, మేజర్ న్యూస్:** ప్రీ మెట్రిక్ పుకార వేతనాల పంపిణీ పై వచ్చిన దరఖాస్తులను పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, దరఖాస్తుల శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఉపకార వేతనాలు పొందేందుకు తాసిల్దారులు జాప్యం లేకుండా కుల, పాదయా ధ్రోపత్రాలను జారీ చేయాలని ఆమె ఆదేశించారు. ఇందుకు అవసం మైతే ప్రత్యేక ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నిటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె ఆర్డీఓ, డీఈఓ లను ఆదేశించారు. మండలంలో పలు ప్రభుత్వ సంస్థలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయంలో ప్రీమెట్రిక్ ఉపకార వేతనాల పంపిణీ పై వచ్చిన దరఖాస్తులను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఉపకార వేతనాలను దరఖాస్తులను పెంచాలన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష నిర్వహిస్తూ పెండింగ్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులు అవగాహన కల్పించాలన్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాల్సిందిగా గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ను ఆదేశించారు. అంతకు ముందు భవిత కేంద్రాన్ని తనిఖీ చేసి పనులు పూర్తి కావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారికి మిఠాయిలు పంపిణీ



చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులను, సిబ్బంది, డాక్టర్ల అటెండెన్స్ రిజిస్టర్ ను, ఓపి రిజిస్టర్ తో పాటు, పరికరాలు తదితరు వివరాలను సంబంధిత వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా టీవీ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డీఈఓ బిక్షపతి, ఎంపీడీవో వేద రక్షిత, తాసిల్దార్ పద్మ, స్థానిక సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్, వైద్యాధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రం లోని అభినవ యూత్ అధ్యరంలో డిఎస్ఎస్ వారి సౌజన్యంతో పద్మనగర్ రైస్ మిల్ లో ఉంటున్న మణికంఠ,వాళ్ల తండ్రికి ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి ఒక సంవత్సరం మంచానికి మరిమితి కాగా నిరుపేద కుటుంబం కావడంతో వాళ్ల కుటుంబ పోషణ కోసం యూత్ తరుపున 75కేజీల బియ్యం, నిత్యావసరాల వస్తువులు, మెడికల్ మందులు అందజేసి వారికి చేయూత నిచ్చారు.యూత్ అధ్యక్షులు జోగు రవీందర్ మాట్లాడుతూ ప్రతి 3 నెలలకి ఇదే విధముగా వారికీ కావాల్సిన నిత్యఅవసరాలు, మందులు సంవత్సరం కాలం పాటు అందిస్తాం అని తెలియజేయడం జరిగింది...ఈ కార్యక్రమం లో యూత్ క్రీడాల కార్యదర్శి బిజ్జ బాలకృష్ణ, గంజి నర్సింహా, మరియు కాలనీ వాసులు రచ్చ కరుణాకర్, ఆడెపు రాజశేఖర్, కుసుమ సాయి,రచ్చ రాజారవీంద్ర, మనీపూరి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు .

## రైతులకు సన్మానం



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల నేరేడు చర్లనందు పాఠశాల"యంగ్ఎర్త్ లీడర్స్" "ఎకో క్లబ్" విద్యార్థుల నేతృత్వంలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఘనంగా సత్కరించారు. స్టేట్ యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం సమన్వయకులు యానాల వెంకటరెడ్డి కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టేది రైతే అని "జై జవాన్ జై కిసాన్"అంటూ దేశానికి సైనికులు,రైతుల ప్రాధాన్యత,వారందించుసేవలను దేశనాయకులు కొనియాడారని అన్నారు. ఇరువురి శ్రేయస్సుతో దేశభవిష్యత్తు ముడిపడి ఉందని, రైతును గౌరవించుకోవడం రైతుకు కష్టం కలగకుండా చూసుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని అన్నారు. నేటివిద్యార్థులు,యువత వ్యవసాయ కార్యక లా పాలపట్ల గౌరవభావం కలిగి అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు నేతృత్వంలో ఎకో క్లబ్, యంగ్ ఎర్త్ లీడర్స్ విద్యార్థులు నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రశం సించారు. ఈ కార్యక్రమంలోమండలవిద్యాధికారిపుట్లూరి సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు సైదులు, జానకిరాములు, శౌరి, వెంకటేశ్వరరావు, కొణతం వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు,నగేష్, వినోద్,సరస్వతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు ఘన సన్మానం



**బీబీనగర్,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం యాదగిరిగుట్టకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వెళుతున్న సందర్భంగా బీబీనగర్ బైపాస్ రోడ్డులోగ్రామపంచాయతీ ఎన్నికల్లో మండలంలో గెలుపొందిన గొల్ల,కురుమ సర్పంచులు వార్డు సభ్యులను శ్రీకృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షుడు గండు బసవయ్య యాదవ్ ఆధ్వర్యంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నూతన పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూదిమెట్ల బాలరాజు యాదవ్,గొర్ల కాపర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండెబోయిన అయోధ్య యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ,భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చీర ఐలయ్య, నాయకులు గూదే శ్రీశైలం, సర్పంచులు కొమిరె శ్రీకాంత్,ఏర్పుల నాగరాజు,డబ్బికార్ రాజేశ్వర్,హుస్సేన్, పెరబోయిన లక్ష్మీనారాయణ,దవాడి సత్యనారాయణ,చింతల రఘుపతి,పొట్టినగారి జగన్, అందె యాదగిరి. ఉప సర్పంచ్,దాబాటి బాల పోచయ్య,దొడ్డి రమేష్ కురుమ,ఉగ్గి నరసింహ కురుమ,గుదే వెంకటేశం,సారాజి కొండల్,ఎర్ర సాని శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్కు పూర్వ విద్యార్థుల సన్మానం



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండలంలోని జూలూరు గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కాసుల అంజయ్య కు తోటి ఎస్ఎస్సి బ్యాచ్ 1983 -1984 జూలూరు పూర్వ విద్యార్థుల బృందం మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అంజయ్య తో పాటు ఉపసర్పంచ్ దాసరి నరసింహ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేముల వెంకటేష్, పోనమోని బసవయ్య, గౌడల సుధాకర్ గౌడ్, రమణారెడ్డి, లక్ష్మారెడ్డి ,కొంగర కృష్ణారెడ్డి, వరిగంటి ప్రభాకర్, ఎండి సలీం. గోవర్ధన్, అశోక్, దేవేందర్ రెడ్డి, ఎస్ వెంకట్ రెడ్డి, నాగేష్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**



భూదాన్ పోచంపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల పాముకాటుతో మృతి చెందిన ఫోటోగ్రాఫర్ యూనియన్ సభ్యుడు చెక్క రమేష్ కుటుంబానికి ఫోటోగ్రాఫర్లు అంతా సుమారు రూ.90,000 ల ఆర్థిక సహాయాన్ని మంగళవారము వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు దోర్నాల గణేష్ ,మాజీ అధ్యక్షుడు గుద్దేటి పాండు, కోశాధికారి రవ్వ నవీన్, సహాయ కార్యదర్శి మాచర్ల కృష్ణానంద , కార్యవర్గసభ్యులు సకినాల సిద్ధేశ్వర్, ఎర్రవల స్వామి, సభ్యులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లి నూతన సర్పంచ్, ఉప సర్పంచ్లకు ఘన సన్మానం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కొంపల్లి గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ జీడీమడ్ల నిర్మల దశరథ,ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డి లను ను కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి నారాయణ రవి ముదిరాజ్ మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయం లో శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి దిశగా నూతన పాలకవర్గం సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించాలని ఆకాంక్షించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలన అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి స్వామి,గ్రామ పాలన అధికారి లోయపల్లి సైదులు,సంకు శంకర్,బండారు మల్లేష్ పాల్గొన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవం వేడుకలు




**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రైతు దినోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వెంకట్రామపురం గ్రామ రైతు ధనమూర్తి నీ నేషనల్ గ్రీన్ క్రాప్స్ టీం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భారతదేశంలో వ్యవసాయ సంస్కరణల న్యాయవాది, రైతు బాంధవుడు, భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ చౌదరి చరణ్ సింగ్ జయంతి డిసెంబర్ 23 , కిసాన్ దివస్, జాతీయ రైతు దినోత్సవం కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ పాల్గొని మాట్లాడినారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక రైతు, ప్రపంచంలో సాయం, కల్చర్ స్ఫూర్తి ప్రదాత, ఆరుగాలం కష్టపడి దేశప్రజలకు అన్నంపెడుతున్న అన్నదాతలు, రైతులను గౌరవిం చుకోవడం సన్మానించడం రైతుకు ప్రోత్సాహకరంగా ఉంటుందని తెలిపినారు. విద్యార్థులు చదువుతోపాటు వ్యవసాయ పనుల పట్ల అనుభవం గడించాల న్నారు. కార్యక్రమంలో ఎన్జిసి నిర్వాహకులు వీ.శ్రీనివాసరావు, ఎకోక్లబ్ విద్యార్థులు ఉపాధ్యాయులు లింగయ్య, పాండురంగచారి, ఖాజామీయా, వేణు కుమార్ పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ర్యాలీ

**దేవరకొండ, మేజర్ న్యూస్:** బంగ్లాదేశ్ లో ప్రతినిత్యం హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఐబీ నుండి కోర్టు వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం బస్టాండ్ ఎదుట బంగ్లాదేశీ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి జూకురి సంపత్ వర్మ మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో మైనారిటీలుగా ఉన్న హిందువులపై నిత్యం దాడులు చేస్తూ వారిని బలవంతంగా మతమార్పిడి చేస్తూ ,అక్కడి మెజారిటీ ముస్లింలు నిత్యం మారణకాండ సృష్టిస్తున్నారని అన్నారు. కేవలం మతం ఆధారంగా ఏర్పడిన బంగ్లాదేశ్ లో ముస్లింలు మారణకాండను సృష్టిస్తున్న మన దేశంలోని ఏ రాజకీయ పార్టీ నాయకులు కనీసం ఇట్టి వ్యవహారాన్ని ఖండించే సాహసం చేయడం లేదని, మైనారిటీలకు కాలిలో ముళ్ళు విరిగిన ఏడ్చి గగ్గోలు పెట్టే మానవతావాదులు, సెక్యులర్ వాదులు, బంగ్లాదేశ్లో మైనారిటీలుగా ఉన్న హిందువులపై నిత్యం దాడులు జరుగుతున్న కనీసం నోరు మెదపడం లేదని ఆయన అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఇట్టి వ్యవహారంపై చర్యలు చేపట్టి అక్కడి మైనారిటీ హిందువులకు రక్షణ కల్పించాలని అన్నారు. బంగ్లాదేశ్ నుండి ఇతర దేశాల నుండి ఇక్కడికి అక్రమంగా వలస వచ్చిన రోహింగ్యాలకు ముస్లింలకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్న రాజకీయ పార్టీలు బంగ్లాదేశ్ లోని



మైనారిటీహిందువులగురించికనీసం మాట్లాడకపోవడం సిగ్గుచేటుఅని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ గౌరవాధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి గురు స్వామి విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు గుంటోజు రామకృష్ణ ,జిల్లా సహాయ కార్యదర్శి ముంత రామకృష్ణ, నగర ఉపాధ్యక్షులు నీలా సంజీవ గండూరి లక్ష్మణ్,బజరంగ్దళ్ నగర అధ్యక్షులు ఐతరాజు శ్యామ్ హిందూ సంఘాల నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ ప్రేమ విందు వేడుకలు



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని సింగారం గ్రామంలో హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చిలో క్రిస్మస్ ప్రేమ విందు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా తహసీల్దార్ నెలపట్ల నరేష్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజ ేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారి కంగా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ వేడుకలు జరపడం హర్షణీయమన్నారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు.సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుతయాని యని తెలిపారు.ప్రేమ విందులో భాగంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు, కీర్తనలు నిర్వహించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కుంభం అండాలు రవీందర్ రెడ్డినీ, వార్డు సభ్యులను క్రైస్తవ సోదరులు శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రార్థనలు చేశారు.మునుగోడు నియోజకవర్గ పాస్టర్ల సంఘం అధ్యక్షుడు పోగుల విజయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,ఎస్సై ఇరుగు రవి, గ్రామ సర్పంచ్ కుంభం అండాలు రవీందర్ రెడ్డి,ఉప సర్పంచ్ ఉప్పునూతల వెంకటేశ్వర్లు,గ్రామ పాలన అధికారి సాగర్ల లింగయ్య,మాజీ సర్పంచ్లు జాల వెంకన్న,జిల్లా వెంకటేశ్వర్లు, చర్చి పాస్టర్లు అధాం,సింయునో,ప్రభాకర్,ఆనంద్, తీమోతి,వార్డు సభ్యులు గుర్రాల సురేష్,పిట్టల శ్రావణ్ ,దుబ్బ ప్రభాకర్ యువత, మహిళలు దైవజనులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన నిరుపేద మహిళ కడారి శారద ఆకస్మికంగా నల్లగొండ గొలగూడ ఆస్పత్రిలో మృతిచెంద డం జరిగింది. గతంలో భర్త చనిపోయి ఇద్దరు కూతుర్లు ఒక కుమారుని, కష్టం చేసుకుని కుటుంబ భారాన్ని మోస్తున్న తరుణంలో అకస్మాత్తుగా శారద మంగళవారం తెల్లవారుజామున మృతిచెందడం జరిగింది, శారద మృతి చెందడంతో తన కూతుర్లు కుమారుడు అనాథలుగా నిలిచారు తల్లి శవం పక్కన అమ్మ ఒకసారి లే అంటూ ఆ పిల్లవాడి అరుపులు పలువురి కంటతడి పెట్టించాయి, దీనితోవెంటనే,మానవతా దృక్పథం తో గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్, 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. తాజా మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్ 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వీరు స్పందించిన వెంటనే గ్రామ యువత ,పెద్దలు, చిన్నలు, చుట్టుపక్క గ్రామాల మానవతావాదులు స్పందిస్తూ తనకు తోచిన ఆర్థిక సహాయాన్ని ఫోన్పే ద్వారా అందజేసి ఆ కుటుంబాన్ని ఆదుకొని మానవత్వం ఇంకా బ్రతికే ఉన్నదంటూ చాటుకున్నారు ఏది ఏమైనా శారద మరణముతో చిన్నారి పిల్లల భవిష్యత్తు ఆగమ్య గోచారంగా తయారైంది ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో పిల్లలు బిక్కు బిక్కు మంటూ దాతల కొరకు ఎదురుచూస్తున్నారు, గ్రామస్తుల సహకారంతో శారద దాన సంస్కరణలు పూర్తి చేశారు ,పలువురు గ్రామస్తులు పిల్లల భవిష్యత్తును గ్రామ పెద్దలు చొరవ తీసుకొని ఒక దారి చూపాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్యాంపస్లోని 'విజ్ఞాన్ కళాతోరణం' వేదికగా జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన క్రిస్మస్ కెరల్స్ (పాటలు), నాటికలు, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా శాంతా క్లాజ్ వేషధారణలో వచ్చిన విద్యార్థి సందడి చేస్తూ అందరికీ మిఠాయిలు పంచడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శాంతి, స్నేహం మరియు సోదరభావాన్ని చాటిచెప్పేలా ఈ వేడుకలను నిర్వహించారు. వేదిక ప్రాంగణాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు, అందమైన క్రిస్మస్ చెట్టు మరియు బహుమతులతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు మరియు అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య క్రిస్మస్ కేక్ కట్ చేసి విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ప్రేమ, త్యాగం వంటి ఉన్నతమైన విలువలను అలవర్చుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఇక క్రిస్మస్ వేడుకల అనంతరం నిర్వహించిన ఫ్రెషర్స్ డే ఫ్లాష్ మాబ్ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా దోటి కుమార్ యాదవ్



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దంతూరు గ్రామ శాఖ అధ్యక్షుడిగా దోటి కుమార్ యాదవ్ ను కాంగ్రెస్ జిల్లా నాయకులు మన్నె వెంకట్ రెడ్డి ,మండలం ప్రధాన కార్యదర్శి బోదాసు చిన్న ఈదయ్య, సర్పంచ్ గోరుగంటి సువర్ణ రవీందర్, ఉప సర్పంచ్ బింగి పూజ శివ, నాయకులు కంబాలపల్లి చంద్రయ్య, కొత్త లింగస్వామి ,పల్లెర్ల రమేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .తన నియామక పత్రాన్ని వారు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జిబ్లాక్ పల్లి గ్రామంలో సర్పంచ్ ఆర్ల కావ్య వెంకటేష్ యాదవ్, ఉప సర్పంచ్ ఆర్ల లింగస్వామి యాదవ్, మండల పశు వైద్యాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 250 మేకలకు,1140 గొర్రెలకు ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొర్ల కాపర్లు గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి తడక రమేష్ చేయూత



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి పురపాలకకేంద్రానికి చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పూర్వ విద్యార్థి మండల ఎస్ఎస్ సి టాపర్ బొమ్మ జతిన్ కుమార్ కాలేజ్ ఫిస్ రూ.30 వేల చెక్కుని మంగళవారం టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ , పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడకరమేష్ వారికి అందజేసి చేయూతనిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ వంగూరి పాండు ,ప్రిన్సిపల్ విశ్వనాథ్, డైరెక్టర్ వంగూరు స్వాతి, టి ఆర్ యువసేన అధ్యక్షుడు వల్లందాస్ ప్రవీణ్ నాయకులు పాలాదియాదగిరి ,ఆకుల రామచంద్రం తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బెడ్,మంచం బహుకరణ



**బీబీనగర్, మేజర్, న్యూస్:** మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన ఎరుకల బాలమణి,పెంటయ్య గౌడ్ జ్ఞాపకార్థం మంగళవారం వారి అల్లుడు కూతురు రంగ పద్మ సుదర్శన్ గౌడ్ తన సొంత నిధుల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రజల సౌకర్యార్థం బెడ్,మంచం ఆసుపత్రి వైద్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని వెంటనే బదిలీ చేయాలి

## విధి నిర్వహణలో స్వతంత్రుడిగా లేని ఎస్పీ ఎమ్మెల్యే ఒత్తిడితో రెడ్డి అధికారిని కాపాడి...బిసీ అధికారిని బలి చేశారు

## కోదాడ కోర్టులో ఒకలా రిమాండ్ డైరీ.. హై కోర్టులో మరోలా రిమాండ్ డైరీ



**సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్:** కర్ల రాజేష్ మృతిపై నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా ఎస్పి నరసింహ ను వెంటనే బదిలీ చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రాష్ట్ర డిజీపీ ని డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.కర్ల రాజేష్ మృతికి కారకులైన ప్రతి ఒక్క అధికారిని సస్పెండ్ చేయాలన్నారు. రాజేశ్ మృతికి కారకులైన పోలీసులపై ఆ శాఖ ఉన్నతాధికారులు తీసుకున్న చర్యలపై మందకృష్ణ అసహనం వ్యక్తం చేశారు.ఎస్సైపై చర్యలు తీసుకోకుండా స్థానిక ఎమ్మెల్యేనే కాపాడుతున్నారంటూ మందకృష్ణ మాదిగ సంచలన ఆరోపణలు చేశారు. ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సై సురేశ్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా ఎస్పీ ఆఫీస్‌కి అటాచ్ చేయడంపై ధ్వజమెత్తారు. ఎస్సైను కాపాడే ప్రయత్నంలో భాగంగానే ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేశారని మండిపడ్డారు.ఈ కేసులో బీసీ వర్గానికి చెందిన కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగంపై సస్పెన్షన్ చేయడం అన్యాయమని అన్నారు.ఎస్సై బలమైన సామాజిక వర్గానికి చెందినవాడు కాబట్టే వదిలేశారని మందకృష్ణ ఫైర్ అయ్యారు.జిల్లా ఎస్పి కోదాడ ఎమ్మెల్యే ఒత్తిడికి కేసును తప్పు దోవ పట్టిస్తున్నారని తెలిపారు.బీసీ సామాజిక బలహీన వర్గానికి చెందిన కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగం ను మాత్రమే సస్పెండ్ చేయడం చూస్తే విధి నిర్వహణలో స్వతంత్రుడిగా లేడన్నారు.రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారని కోదాడ డియస్పి శ్రీధర్ రెడ్డి, చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి ని సస్పెండ్ చేయలేదన్నారు.ఎస్పీకి తెలియకుండానే చిలుకూరు ఎస్సై సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ కు తీసుకెళ్లి లక్ష్మి కాంత్ రెడ్డి తోనే ఎందుకు పోస్ట్ మార్టన్ చేయించారు.కోదాడ నుండి హైదరాబాద్ వరకు పోలీసుల వాహనంలో రామకృష్ణారెడ్డినే వీడియో గ్రాఫర్ గా తీసుకెళ్లి ఎందుకు వీడియోలు తీయించారు. బీసీని బలి చేయడానికి రెడ్డిలను కాపాడడం కొరకు ఎమ్మెల్యే చెప్పిన మాటలకు ఎస్పి కేసు తప్పుదోవ పట్టించడానికి ప్లాన్ వేశారని తెలిపారు. నవంబర్ 10న కోదాడ కోర్టులో సమర్పించిన రిమాండ్ డైరీ.. డిసెంబర్ 01న హైకోర్టులో సమర్పించిన రిమాండ్ డైరీ ఎలా మార్తుందన్నారు. కోర్టు ముందు ఐకాన్ ఇంజక్షన్ ఇచ్చి రిమాండ్ ఎలా చేస్తారని తెలిపారు. ఈ అవకతవకలకు చిలుకూరి ఎస్సై మూలకారకుడని ఆరోపించారు. దర్యాప్తు అధికారిని కాదని హైకోర్టుకు సీఐ ని ఎందుకు పంపారన్నారు.రాజేష్ మరణించి 45 రోజులు అవుతున్న ఎస్పీ ఏలాంటి వివరణ జవాబు, ఖండించడం లేదని కేసుని కప్పుపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజేష్ ను అక్రమ నిర్బంధన చేసిన వారు సస్పెండ్ చేసే వరకు మా ఉద్యమం ఆగదన్నారు.ఈ కేసులో కారకులైన రెడ్డి పోలీస్ అధికారులను తప్పించి బలహీన వర్గాల అధికారి బలి చేసే ప్రయత్నం ఎస్పీచేశారని అందువల్ల తక్షణమే జిల్లా నుండి ట్రాన్స్ఫర్ చేయాలని డిజిపి, ఉన్నత అధికారులకు విజ్ఞప్తి,డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.పోలీస్ శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే మేము పోరాటాలు చేస్తామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో నిరవధిక దీక్షలు,నిరంతరం ధర్నాలు, రాస్తారోకోలు,నిరసనలు చేపడతామని పిలుపునిచ్చారు. ఈనెల 30న కోదాడ నియోజకవర్గంలో కర్ల రాజేష్ సంతాప సభ పేరుతో వేలాదిమంది ఈ సంఘటన వ్యతిరేకించి లాక్ అప్ డెత్ ను ఖండించే ప్రజలు, ప్రజాసంఘ వాదులు,దళిత సంఘాల అందరితో భారీ సభను జరిపి ఈ భవిష్యత్తు ఉద్యమాన్ని జిల్లా వరకు కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని జరిపే విధంగా ప్రణాళికను చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ సీనియర్ అడ్వకేట్ డప్పు మల్లయ్య, బచ్చలకూరి వెంకటేశ్వర్లు, చింతలపాటి చిన్న శ్రీరాములు, యాతాకుల రాజన్న, చింత వినయ్ బాబు, ఎర్ర వీరస్వామి, ములకలపల్లి రవి,తల్లమళ్ళ హుస్సేన్, కోట గోపి,బొల్లెద్దు వినయ్,కనుకుంట్ల వెంకన్న,గ్యార కనకయ్య, చింత సతీష్, బొడ్డు విజయ్, మీసాల శ్రీను అడ్వకేట్, సిరిపంగి లింగస్వామి, వల్దాస్ జానీ,చెరుకుపల్లి సతీష్,కిరణ్, మేడి కృష్ణ, కొండేటి గోపి,ఆదిమల్ల మోహన్, దైద శ్రీను, గంట బిక్షపతి, రాజేష్, మిర్యాల చిన్ని, మొండి కత్తి మనోజ్, గోపీచంద్, షేక్ నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మేటిచందాపురం గ్రామ శాఖ అధ్యక్షుడిగా సిలివేరు రమేష్



**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** మండలంలోని ఇందుర్తి మేటిచందాపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా సిలివేరు రమేష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు పార్టీ నాయకులు ఆయనని ఏకగ్రీవ తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో నామపూర్ మాజీ ఎంపిటిసి సరిత నగేష్ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఏరుకొండ అబ్బయ్య ఐతగోని యాదగిరి, అనంతల వెంకటేష్,ఐతగోని గణేష్, ఏరుకొండ లింగ స్వామి, లపంగి బిక్షం, ఐతగోని రఘు, వార్డు నెంబర్లు గల్లి నర్సింహా,లపంగి సాయి,చేపూరి ఫావని. దొడ్డి యాదగిరి, ఏరుకుండ రామచంద్ర%శీ%, మౌలాలి, హుసన్,చేపూరి సైదులు, స్వామి, మానుపాటి అంజయ్య, ఊరుపక్క శంకర్,గిరి యాదయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు మంగళవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పోసాని వెంకట రమణరావు మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమని అన్నారు.విద్యార్థులకు చిన్ననాటి నుండే,అన్ని పండగల ప్రాముఖ్యతను తెలియచేయడానికి పాఠశాలలో వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు శాంటా క్లాజ్,ఏంజెల్ వేషధారణలో అలరించారు.క్రీస్తు జనన వృత్తాంతాన్ని తెలిపే పశువుల పాక,క్రిస్మస్ ట్రీ,స్టార్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తదనంతరం ప్రత్యేక ప్రార్థనలు,సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.క్రిస్మస్ కేక్ కట్ చేసి,అందరికీ మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలోడీన్ ప్రేమ్ సాగర్,నాగ మల్లేశ్వరి,సంధ్య,ప్రియాంక,మమత,నందిని,శ్రీకళ,లక్ష్మి,గోవర్ధన్, మమత,తేజస్వి బైరి అభి , బైరిఆశిస్సు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**బీబీనగర్,మేజర్,న్యూస్:** గొర్రెలకు వచ్చే వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలని నట్టల నివారణ మందులను జీవాల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ రైతులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమానికి సర్పంచ్ స్థానిక వార్డు సభ్యులతో కలిసి జీవాలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పశువుల కోసం ప్రధానంగా గొర్రెల కాపరుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను గొర్రెల మేకల పెంపకందారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి ఉష, వార్డ్ సభ్యులు మంగ అశోక్,సోమ శివ,పిట్టల శ్యామల శ్రీనివాస్,బుర్రి సుదర్శన్,నెల్లుట్ల శ్రీశైలం, రోడ్డయమున,యూత్ కాంగ్రెస్ పట్టణ శాఖ ఆధ్యక్షులు ఉప్పాలంచి శ్రీకాంత్,పంజాల సదానంద్ గౌడ్,పింగల్ అన్న సేవాదళ్ సభ్యులు కాసుల రఘునందన్ గౌడ్,ఎండి మోయిన్,తుమ్మల నర్సింహా రెడ్డి,ఎలుగుల నరేందర్,ఆకుల రవి పాశం మహిపాల్ పెరబపోయిన సాయి మల్లేష్ పశు వైద్యం శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లో హిందువులను చంపుతుంటే మౌనం వహించడం అన్యాయం



**మునుగోడు,మేజర్ న్యూస్:** బంగ్లాదేశ్ లో హిందువులను చంపుతుంటే మౌనం వహించడం అన్యాయం అని బిజెపి మునుగోడు మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాటాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసను ఖండించని శక్తులపై మండిపడ్డారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై అమానవీయంగా దాడులు జరుగుతూ ప్రాణాలు కోల్పోతున్నా, ఒక్క రాజకీయ పార్టీ, ఒక్క సెక్యులర్ నేత, ఒక్క మైనార్టీ నాయకుడు, ఒక్క పౌరహక్కుల నేత, ఒక్క పాలస్తీనా మద్దతుదారు కూడా ఖండించకపోవడం దారుణమన్నారు.అక్కడి హిందువు మనిషి కాదా?" అని ప్రశ్నించారు. మానవహక్కులు, సెక్యులరిజం పేరుతో మాట్లాడే శక్తులు ఈ హింసపై స్పందించకపోవడం వారి ద్వంద్వ వైఖరిని బయటపెడుతోంద న్నారు.ఇక హిందువులను ఉద్దేశించి మాట్లాడుతూ మొద్దు నిద్ర, దొంగ నిద్ర వీడి ఆలోచించాలనీ హితవు పలికారు. మీ భవిష్యత్ తరాలను కాపాడుకునే సమయం వచ్చింది అంటూ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా హిందువులపై జరుగుతున్న దాడుల విషయంలో అంతర్జాతీయ వేదికలపై స్పష్టమైన వైఖరి తీసుకుని బాధితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకోవాలి



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్ :** విద్యార్థులు చిన్నప్పటినుండే మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఇంపాక్ట్ నారీసెల్ డైరెక్టర్ వీరవెల్లి శ్రీలత అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి భవిష్యత్తు అంతా కూడా విద్యార్థులపై ఆధారపడి ఉందని, విద్యార్థులను తల్లిదండ్రులను ఎలా గౌరవించాలి, బాలికలకు సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. నేటి భావి భారత తరానికి ఉపయోగపడే విద్యార్థులుగా తయారవ్వాలి అన్నారు. కార్యక్రమంలో శిక్షకురాలు భవాని, ఇంపాక్ట్ ట్రైనర్ కొత్త లక్ష్మణ్, హెచ్ఎం గుత్తికొండ కళింగారెడ్డి, షేక్ బాషా పాల్గొన్నారు.